PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

గురువారం 05-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 183 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలి: రేవంత్‌రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సచివాలయంలో కలెక్టర్లతో సీఎం సమావేశమయ్యారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. “ గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి.





## ఏ దేశంలో చమురు నిల్వలెంత? పెట్రోల్, డీజిల్ ధరల మాటేంటి?

- ప్రపంచంలోనే ఎక్కువ నిల్వలు ఉన్నది ఇక్కడే. ఇక్కడి చమురు ‘హెవీ క్రూడ్’ అవ్వడం వల్ల వెలికితీత కష్టం
- ఇక్కడ చమురు తీయడం చాలా సులభం, తక్కువ ఖర్చుతో కూడుకున్నది.
- భారీ నిల్వలు ఉన్నప్పటికీ, అంతర్జాతీయ ఆంక్షల వల్ల ఎగుమతులపై ప్రభావం.
- ఇక్కడ చమురు ఎక్కువగా ‘ఆయిల్ సాండ్స్’ రూపంలో ఉంటుంది.
- పశ్చిమాసియాలో కీలకమైన చమురు ఉత్పత్తిదారు
- అబుదాబిలో అత్యధిక నిల్వలు
- చిన్న దేశమైనప్పటికీ, ప్రపంచ చమురులో దాదాపు 6% వాటా
- ఐరోపా, ఆసియా దేశాలకు ప్రధాన చమురు సరఫరాదారు. ప్రస్తుతం ఆంక్షలు ఎదుర్కొంటోంది.
- నిల్వల పరంగా 9వ స్థానంలో ఉన్నా, టెక్నాలజీ వల్ల ఉత్పత్తిలో ప్రపంచంలోనే నంబర్ 1.
- ఆఫ్రికా ఖండంలో అత్యధిక చమురు నిల్వలు కలిగిన దేశం నిల్వలు కాదు.. ఉత్పత్తే కీలకం



## ఒమన్, కువైట్, ఖతార్ దేశాధినేతలకు ప్రధాని మోదీ ఫోన్

ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు భారత్‌కు చెందిన ముగ్గురు మృతి చెందారు. ఈ పరిణామాల నడుమ ఒమన్, కువైట్, ఖతార్ పాలకులతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఆయా దేశాలపై జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేశారు.“ఒమన్ సుల్తాన్ హైథమ్ బిన్ తారిఖ్, కువైట్ యువరాజు సభా అల్-ఖాలీద్ అల్-సభా, ఖతార్ ఎమిర్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీలతో ప్రధాని మోదీఫోన్‌లో వేర్వేరుగా మాట్లాడారు. ఈ దేశాలపై దాడులను ఖండించారు. అక్కడి భారతీయుల క్షేమ సమాచారం గురించి ఆరా తీశారు. వారి భద్రత గురించి చర్చించారు. దౌత్యమార్గాలు, చర్చల ద్వారా ప్రాంతీయ శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించాలని నేతలంతా ఏకాభిప్రాయానికి వచ్చారు” అని అధికార వర్గాలు తెలిపాయి.

## తెలంగాణలో గరిష్ఠ స్థాయికి విద్యుత్ వినియోగం

- తెలంగాణలో విద్యుత్ డిమాండ్ గరిష్ఠ స్థాయికి చేరుకుంది. రాష్ట్ర చరిత్రలోనే మంగళవారం అత్యధిక విద్యుత్ వినియోగం నమోదైంది.
- రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ 18,139 మెగావాట్ల విద్యుత్ వినియోగించినట్లు అధికారులు వెల్లడించారు.



## కవిత ధర్నా..

### అదుపులోకి తీసుకున్న పోలీసులు



హైడ్రాకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ వెంచర్లు కనిపించడం లేదా? అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. నార్సింగిలోని ఓ వెంచర్ వద్ద స్థానికులతో కలిసి ఆమె ధర్నా చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకొని పోలీసు వాహనాల్లో తరలిస్తుండగా.. జాగృతి కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, జాగృతి కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది.అంతకుముందు మూసీ నది పక్కన నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌పై కవిత ఆరోపణలు చేశారు. మధ్యాహ్నం నుంచి ఆ వెంచర్ వద్దే బైఠాయించారు. సాయంత్రం సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులోనే ధర్నా కొనసాగించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చే వరకు కదిలేది లేదని స్పష్టం చేశారు. మూసీని ఆనుకుని భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. పేదల ఇళ్లు కూలుస్తూ రియల్ ఎస్టేట్‌వెంచర్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు.

## చర్చిద్దామన్నారు.. కానీ ఆలస్యమైందని చెప్పాను - ట్రంప్



ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. చర్చలకు సిద్ధమని ఇరాన్ నేతలు చెప్పారని.. అయితే, ఇప్పటికే ఆలస్యమైందని చెప్పినట్టు పేర్కొన్నారు. ఇరాన్ నాయకత్వంతోపాటు ఆ దేశ గగనతల రక్షణ, వాయుసేన, నౌకాదళ వ్యవస్థలన్నీ తుడిచిపెట్టుకుపోయినట్టు తెలిపారు. ఈ మేరకు సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు.వాల్‌స్ట్రీట్ జర్నల్‌లో వచ్చిన ఓ కథనాన్ని ట్రంప్ ఖండించారు. ఆ పత్రిక అభిప్రాయంతో ఏకీభవించడం లేదన్నారు. అమెరికా ఆయుధ నిల్వలు తక్కువగా ఉన్నాయని, ఎక్కువ కాలం యుద్ధం కొనసాగితే అవి నిండుకునే ప్రమాదం ఉందన్న వార్తలను అధ్యక్షుడు తోసిపుచ్చారు. మధ్యస్థ, ఉన్నతస్థాయి ఆయుధాలు అపరిమిత సంఖ్యలో ఉన్నాయని, అవి చాలా శక్తిమంతమైనవన్నారు.

## పరిపాలన చేస్తున్నవా.. పరాచకాలు ఆడుతున్నవా..

### సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ కుమార్ ఫైర్

**దగ్గర భూములు గుంజుకుంటమని చెప్పి నోటీసులు ఎట్ల ఇస్తవు.. గుంజుకోవడానికి బుల్డోజర్లను ఎట్లా పంపుతవని సీఎం రేవంత్ రెడ్డి పనితీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్‌కుమార్.**



ఇది దోపిడీ ప్రభుత్వం.. బాధ్యత లేని ప్రభుత్వమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్‌కుమార్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పనితీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏదైనా పరిపాలనపై పట్టున్నదా అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. కలెక్టర్లకైనా సమాధానం చెప్పాలె. శారదా పీఠం దగ్గర భూములు గుంజుకుంటమని చెప్పి నోటీసులు ఎట్ల ఇస్తవు.. గుంజుకోవడానికి బుల్డోజర్లను ఎట్లా పంపుతవని ప్రశ్నించారు.తెల్లవారు జామునే హరీష్ రావు పోయిన తర్వాత తప్పయిపోయిందని ఎట్లా రిట్రీట్ అయితవు. టీ హబ్‌లో, టీ వర్క్స్‌లో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు పెట్టొచ్చునని జీవోలు ఎట్ల ఇస్తవు..

## హోర్ముజ్ మూసివేశాక..

## ఇవీ ఆప్షన్లు!

ఇరాన్-ఇజ్రాయెల్,అమెరికా యుద్ధంతో గల్ఫ్‌దేశాలను అంతర్జాతీయ వాణిజ్యంతో అనుసంధానించే హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. దీంతో పెట్రోలియం, గ్యాస్ రవాణాకు పెద్ద ఆటంకం ఏర్పడుతుందన్న ఆందోళనలు నెలకొన్నాయి. అయితే దీనికి ప్రత్యామ్నాయ మార్గాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.



# ఆయకట్టును స్థిరీకరించాలని మంత్రి ఉత్తమ్ కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వినతి.

- రైతన్నలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

మేకార్తి దినపత్రిక మార్చి 4 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట జిల్లా పరిధిలోని రంగనాయక సాగర్ రిజర్వేయర్ నుంచి డి10 కెనాల్ నుంచి జనగామ నియోజకవర్గంలోని కొమురవెల్లి మండలంలోని తపాస్ పల్లి రిజర్వేయర్ డి3 కెనాల్ పరిధిలో ఉన్న ఆయకట్టును స్థిరీకరణ చేసి దూల్మిట్ట, చేర్యాల మండలాల పరిధిలోని కమలాయపల్లి, అర్జున్ పట్ల, ఆకునూరు, జాలపల్లి, లింగాపూర్,దూల్మిట్ట గ్రామాల పరిధిలోని సుమారు 7 వేల ఎకరాలకు



రంగనాయక సాగర్ డి10 కెనాల్ కింద స్థిరీకరించాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల్ కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకరం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో కూడా అక్కడి రైతుల సమస్యను ఎంపీ దృష్టికి తీసుకురాగా కాల్వలను పరిశీలించి రైతులతో మాట్లాడిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి రైతుల అవసరాల నిమిత్తం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వినతి పత్రం సమర్పించిన తక్షణమే సానుకూలంగా స్పందించిన మంత్రి టెంపర్వరి జీవోను అమలు చేసి రైతులకు సాగునిరు అందించారు. రాబోయే శీతాకాలన్ని దృష్టిలో పెట్టుకొని బుధవారం నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి చెరువులలోనికి నీటిని విడుదలచేసి రైతన్నలకు సాగునీరు అందించాలని కోరారు. అలాగే గతంలో ఇచ్చిన టెంపర్వరి జీవో కాకుండా పర్మినెంట్ జీవో ఇవ్వాలని మంత్రిని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. దీనివల్ల భూగర్భ జలమట్టం పెరిగి రైతులకు మేలు జరుగుతుందని అయన వివరించారు. ఈ విషయంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు ఎంపీ చామల్ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతన్నలకు అండగా ఉంటామని ఎంపీ చాముల కిరణ్ కుమార్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు.

# విద్యార్థులతో కలిసి.. భోజనం చేసి...

- కేజీబీవీ విద్యార్థులతో భోజనం చేసిన కలెక్టర్ గరిమ అగ్రవాల్
- బోయినపల్లి కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

మేకార్తి దినపత్రిక, మార్చి జీరో ఫోర్ బోయినపల్లి,

బోయినపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ను కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, వంట గది, బియ్యం, పప్పులు, గుడ్లు ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయం కావడంతో మెనూ పరిశీలించి.. కలెక్టర్ ప్లేట్ తీసుకొని భోజనం తీసుకుని విద్యార్థులతో కలిసి కింద కూర్చొని తిన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అని ఆరా తీశారు. ఈ రోజు తింటున్న ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్స్ ఏమి ఉన్నాయో ప్రశ్నించారు? రోజూ ఎంత పరిమాణంలో తీసుకోవాలి.. విద్యార్థులు



వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని ప్రశ్నించారు? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం విద్యాలయం పై అంతస్తులో నిర్మిస్తున్న గదులు, టాయిలెట్లు ఇతర పనులపై ఉపాధ్యాయుల నుంచి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. పదో తరగతి, ఇతర తరగతుల విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ కు సంబంధించి అన్ని పాఠాలు చదవాలి.. రాయాలి అని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఉద్యోగం లేదా వృత్తిలో స్థిరపడిన తర్వాత మిగతా విషయాలు ఆలోచించాలని దిశానిర్దేశం చేశారు.

# రాజన్న సిరిసిల్లా జిల్లాలో సిరిసిల్లా, వేములవాడ పట్టణాలకు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

- జిల్లా ఎస్పీ గారికి వినతి పత్రం ఇచ్చిన మ్యాకల పర్శరాములు జిల్లా అధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం

మేకార్తి దినపత్రిక, మర్చి 04 చందుర్తి మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్లా జిల్లా కేంద్రం అయిన సిరిసిల్లా మరియు పుణ్యక్షేత్రం అయిన వేములవాడ పట్టణాలలో రోజురోజుకు వాహన రాకపోకలు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల సురక్షిత ప్రయాణం కోసం ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్



ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ గారిని కోరుతూ వినతి పత్రం సమర్పించినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు తెలిపారు. ప్రస్తుతం సిరిసిల్లా మరియు వేములవాడ పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాల వద్ద వాహనాల రద్దీ అధికమవుతోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పుణ్యక్షేత్రం అయిన వేములవాడలో పండుగలు, ప్రత్యేక దినాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక విభాగం అవసరం ఉందని వివరించారు. అందువల్ల ప్రజల భద్రత, ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం సిరిసిల్లా మరియు వేములవాడ పట్టణాలలో ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని జిల్లా పోలీస్ శాఖను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు నాగారం కొమురవ్వ పాల్గొని, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు రోడ్లపై సురక్షితంగా ప్రయాణించేందుకు ఈ నిర్ణయం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజల ప్రయోజనార్థం వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# షార్ట్ వీడియో పోటీల విజేతలకు 'వండర్లా' ఉచిత కూపన్ల పంపిణీ: సీపీ రశ్మీ పెరుమాళ్ ఐపీఎస్

మేకార్తి దినపత్రిక మార్చి 4 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా వేదికగా నిర్వహించిన మొదటి విడత ఆన్‌లైన్ షార్ట్ వీడియోల పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్ ఐపీఎస్ చేతుల మీదుగా బహుమతులు అందజేసిన విషయం తెలిసిందే. విజేతలకు 1వ, 2వ మరియు 3వ బహుమతులతో పాటు, పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. సిద్దిపేట పోలీసులు రూపొందించిన ఈ వినూత్న కార్యక్రమానికి ఆకర్షితులైన ప్రముఖ వినోద సంస్థ 'వండర్లా' , విజేతలకు



ఉచిత ప్రవేశ కూపన్లను స్పాన్సర్ చేసింది. సీపీ సమక్షంలో ఈ కూపన్లను విజేతలకు పంపిణీ చేయడం జరిగింది. షార్ట్ వీడియో కాంటెస్ట్ 2.0 ప్రారంభం మొదటి విడతకు వచ్చిన అనూహ్య స్పందనతో, ఇప్పుడు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షార్ట్ వీడియో కాంటెస్ట్ 2.0 ను ప్రారంభించడం జరిగింది. సమాజంలో చైతన్యం నింపేందుకు యువత, కంటెంట్ క్రియేటర్లు మరియు ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ పోటీలో పాల్గొనాలని సీపీ పిలుపునిచ్చారు.

**పోటీ అంశాలు:**

1. సైబర్ నేరాలపై అవగాహన 2. మహిళల భద్రత మరియు వేధింపుల నిరోధం 3. ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన 4. ఈవ్ టీజింగ్ నిరోధం 5. మాదక ద్రవ్యాల నిర్మూలన సామాజిక బాధ్యతతో కూడిన వీడియోలను రూపొందించి, సోషల్ మీడియాలో మా అధికారిక ఖాతాలను ట్యాగ్ చేయండి. ప్రతిభావంతులకు ఆకర్షణీయమైన బహుమతులు అందించబడతాయి. యువత తమ సృజనాత్మకతతో సమాజ మార్పులో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరడమైనది.

# పార్థివదేహానికి నివాళులు.

మేకార్తి దినపత్రిక మార్చి 4 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ మండలం పసరమడ్ల గ్రామంలో అనారోగ్యంతో కూరెంల చంద్రమౌళి గౌడ్(59) పరమపదించగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరమర్శించిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ వారి వెంట జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు శివరాత్రి కుమార్, పసరమడ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెంల రవి, శామీర్ పేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంసాని కృష్ణ రెడ్డి,సీనియర్ నాయకులు దూడల తిరుపతి, సాదం జంపన్న, సాదం మధుసూధన్, పత్తి నరేందర్, తాంద్ర ప్రవీణ్,కృష్ణ,రమేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో త్రాగు నీటి సరఫరా ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలి

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 04



ఆర్జీ వన్ జి.ఎం.తో కలిసి గోదావరి నది వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్ ను పరిశీలించిన ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్.గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న కార్మిక కుటుంబాల కు రాబోయే వేసవి కాలం దృష్ట్యా త్రాగు నీటి సరఫరా లో ఆటంకం లేకుండా సక్రమంగా జరగడానికి ఏ విధంగా కృషి చేయాలనే ఆలోచన తో సింగరేణి ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ తో కలిసి బుధవారం గోదావరి నది వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్ ను మరియు నది లో నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మడ్డి ఎల్లా గౌడ్ మరియు అధికారులు.

# వెల్జిపూర్ గ్రామంలో పెద కుటుంబ ఆడబిడ్డ వివాహానికి 10000 వేల రూపాయల టేక్ మంచాలను అందజెసిన బెంద్రం.తిరుపతిరెడ్డి

మేకార్తి దినపత్రిక, మార్చి 04 ఇల్లంతకుంట మండల రిపోర్టర్ ఎల్ రాజు



ఇల్లంతకుంట మండలంలో వెల్జీపూర్ గ్రామంలో పేద కుటుంబ తాడురి.దుర్గయ్య - లక్ష్మి పుత్రిక అనూష - అరుణ్ వివాహనికి టేక్ మంచాలు 10000 పది వేల రూపాయల వస్తువులను బి టి ఆర్ భేశ్రీద్రం తిరుపతి రెడ్డి ) ఫౌండేషన్ ద్వారా సహాయం అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహాలకు కళ్యాణ కానుకలు , సహాయాలు అందిస్తూనేఉంటామన్నారు గ్రామాలలో యువకులు , సేవా ప్రతినిధులు సమాచారమాందించలన్నారు. ఈ పుణ్య శుభ సహయ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు బొల్లారం.ప్రసన్న కుమార్ చిట్యాల.శ్రీనివాస్ బొల్లారం.పర్శరములు వర్కోలు.వెంకటేష్ తదూరి.రాజయ్య వర్కోలు.అజయ్ తదూరి.అనిల్ పందిళ్ళ. అశోక్ సంగేపు.లింగం జక్కుల.బలయ్య తదూరి.శివ తదూరి.వేణు సంగేపు.సాయి చరణ్ ఎడ్ల.శంకరయ్య సంగేపు.నరేష్ , శ్రీనివాస్ తదితరులు నూతన వధువును ఆశీర్వదించినారు.

# ఒకేసారి 3నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయం

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి. మార్చ్ 04.



రేషన్ బియ్యం పంపిణీపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రేషన్ లబ్ధిదారులకు మూడు (ఏప్రిల్, మే, జూన్) నెలల కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం ఆదేశాలు జారి చేసింది. చీఖీూా కింద ఆయా రాష్ట్రాలకు కేటాయించిన నిల్వలను వెంటనే లిఫ్ట్ చేయాలని ఆదేశించింది.

# ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసిన డిసి హెచ్ఎస్ రవీందర్..

మేకార్తి దినపత్రిక మార్చి 4 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రోజు అకస్మాత్తుగా డి సి హెచ్ ఎస్ రవీందర్ తనిఖీ చేపట్టారు తనిఖీలో భాగంగా హాస్పిటల్ లో ఎంతమంది పేషెంట్లు ఉన్నారు వారి మందులు సౌకర్యాలు గురించి పరిశీలించారు హాస్పిటల్ లో ఉన్న పేషంట్లను మందులు సరిగా అందుతున్నాయా లేదా అనిఅడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సుజన్, వెంకటరమణ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు

# మల్లన్న సాగర్ 12 ప్యాకేజ్ కెనాల్ ద్వారా సాగునీరు రైతులకు అందించాలని

**– భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సౌల్ల కాంతి కుమార్**





మే కార్తి దినపత్రిక, మార్చ్ 04 ముస్తాబాద్

ముస్తాబాద్ భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో గత రెండు సీజన్ల నుండి రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు వేయనందుకు ప్రభుత్వ మొండి వైఖరి మార్చుకొని రైతు బంధు వెంటనే రెండు పంటలకు ఇవ్వాల్సిన రైతు భరోసా మొత్తాన్ని చెల్లించాలని ముస్తాబాద్ మండలానికి మల్లన్న సాగర్ 12 ప్యాకేజ్ కెనాల్ ద్వారా నీటిని అందిస్తూ పెండింగ్ లో ఉన్న కెనాల్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని వచ్చే మండుటెండల్లో రైతులకు ఆ కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని, ముస్తాబాద్ లింగని కుంట ద్వారా తాగు మరియు సాగు నీటిని అందించాలని స్థానిక ముస్తాబాద్ తహసిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి జిల్లా కౌన్సిల్ నెంబర్ మెరుగు అంజాగౌడ్, మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,ఆవునూర్ సర్పంచ్ నక్కదాసరి రవిందర్ ,ఉపసర్పంచ్ దగ్గు భవిత-నవీన్,శక్తి కేంద్ర ఇంచార్జులు మెంగని మహేందర్,వరి వెంకటేష్, కటకం మహేష్,మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కాసోడి రమేష్,చిట్టినేని శ్రీనివాస్ రావు, బాధ నరేష్,చిగురు వెంకన్న,రవి,సర్దాని, పొన్నాల సత్యం రెడ్డి,నందం,కనకయ్య,తిరుపతి, పేద్దూరి శ్రావణ్,నర్ర ప్రశాంత్,గుడికందుల మహేందర్ రెడ్డి , గూడ బాల్ రెడ్డి,ఆకాష్, గూడ మహేందర్, వెంకటేష్,సోషల్ మీడియా కో కన్వీనర్ ధన్యోకుమార్ బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్:-

మేకార్తి దినపత్రిక మార్చి 4
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



రంజన్ ఉపవాసం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో అధ్వర్యంలో మజీద్ ఆవరణలో మొక్క నాటిన మజీద్ కమిటీ అధ్యక్షులు ఏం డి సాదిక్ మరియు కమిటీ సభ్యులు. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో రంజన్ ఉపవాసం సందర్భంగా మజీద్ ఆవరణలో కమిటీ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులుతో కలిసి మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కట్లకుంట గ్రామంలో రంజన్ ఉపవాసం సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని బాదం మొక్క నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎంపీ సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ చాలా బాగుందని భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మంచి కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరూ కూడా మొక్కలు నాటి పర్యావరణానికి తోడ్పడాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాదిక్,మజీద్ కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు జవీద్ హాలీ, మసూద్, నాసిర్,సలీం,ఏజెంట్ హైమద్ ,సయ్యద్ ముక్తార్ ,హైమద్ జగిత్యాల జిల్లా అధ్యక్షుకు గోపి ఉపాధ్యక్షులు ఏండి రహీం జిల్లా సలహాదారు అబ్దుల్ మజీద్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నూతుపెల్లి చిన్న భూమయ్య కో ఆప్షన్ షేక్ హైమద్ మాజీ ఎంపీటీసీ పల్లాల రాజేశ్వర్ రెడ్డి యూత్ అధ్యక్షులు ముగల నరేందర్ అశోక్ మరియు గ్రామ ప్రజలు మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గంభీరావుపేట లో “జర్నలిజం సర్టిఫికెట్ కోర్స్ “ ప్రారంభం.

మేకార్తి దినపత్రిక మార్చ్ 4 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జర్నలిజం అంటే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాను ఉపయోగించి ప్రపంచవ్యాప్తంగా వార్తల సేకరణ,వార్త రాసే విధానం, వార్త లక్షణాలు,వార్తనిర్మాణం, లీడ్ ఎడిటింగ్, వార్త కథనాలు, వార్త అనువాదం, ఇంటర్వ్యూలు చేసే విధానం మరియు జర్నలిజం కోసం ఉపయోగించే వివిధ రకాల మీడియా వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, పుస్తకాలు, బ్లాగులు, సోషల్ నెట్వర్కింగ్ మరియు సోషల్ మీడియా సైట్లు తయారు చేసే విధంగా శిక్షణ ఇచ్చి, ఉన్నత చదువులు,ఉద్యోగ,ఉపాధి అవకాశం పొందుకునే విధంగా విద్యార్థులు తయారుకావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వి. విజయ లక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని తెలుగు విభాగం దీపిక, భార్గవి ఆధ్వర్యంలో ప్రారంభించినందుకు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ వి. విజయలక్ష్మి మరియు అధ్యాపక బృందం అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్



కన్వీనర్ వి.వాణి మేడం గారు,టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్, డాక్టర్ ఆది విష్ణు, కే. వి బిక్షమయ్య,ఏ.మనోహర్, బి.శ్రీనివాస్,సుచరణ్, మహేష్,కృష్ణ ప్రసాద్, జగన్నాదం, రవీందర్,రమ్య, శంకర్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# పబ్లిక్ టాయిలెట్స్ కు డోర్ లేక ఇబ్బందులు..

**– గ్రామపంచాయతీ కి వచ్చే మహిళలకు అవస్థలు..**

మేకార్తి దినపత్రిక మార్చ్ 4 గంభీరావుపేట మండల రిపోర్టర్




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ప్రక్కన ఉన్నటువంటి మూత్రశాలు, మరుగుదొడ్లు డోరు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ పనుల నిమిత్తం గ్రామాల నుంచి నిత్యం వందలాది మంది ప్రజలు, కార్మికులు, మహిళా ఉద్యోగులు, విద్యార్థులు వివిధ గ్రామాలనుండి గ్రామ పంచాయతీకి రాగ. మండల కేంద్రంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో మూత్రశాలలకు వెళ్లాల్సి వస్తే ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొన్నది. 20 రోజుల క్రింద గ్రామసభలో మరమ్మత్తులు చేస్తానని చెప్పినప్పటికీ అది అలాగే ఉండిపోయిందని మరి మహిళలకు చాలా ఇబ్బందికరంగా మారిపోయింది ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి, ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు

# అభివృద్ధి పర్వతాన్ని ఎక్కేశాం... కానీ మనసులోని శాంతిని మాత్రం లోతైన లోయలో వదిలేశాం!

మే కార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇన్చార్జ్ తాళ్ల రవీందర్ రెడ్డి మార్చ్ 4



టెక్నాలజీ ఆకాశాన్ని తాకింది... నగరాలు నక్షత్రాల్లా మెరుస్తున్నాయి ... నాగరికత శిఖరాగ్రాన్ని అందుకుంది. కానీ మన హృదయాల్లో మాత్రం చీకట్లు తొలగలేదే! చరిత్ర మనకు దౌత్యం గొప్పతనాన్ని నేర్పింది... సంభాషణే సమస్యలకు పరిష్కారం అని పలికింది. అయినా మనం వినలేకపోతున్నాం. మనమే సృష్టించిన ఆయుధాలు ఒక్క క్షణంలో ప్రపంచాన్ని భస్మం చేయగలవని తెలిసినా... రక్తపాతాలు ఆగడం లేదు. నాయకుల ఈగోలు... ఆధిపత్యాల మదం... కొన్ని నిర్ణయాలు కోట్లాది అమాయకుల జీవితాలను బలిపీఠంపై నిలబెడుతున్నాయి. దేశాల గౌరవం పేరుతో యుద్ధాలు చేస్తున్నాం... కానీ మనుషుల ప్రాణాల విలువను మర్చిపోతున్నాం. అభివృద్ధి పేరుతో మనం నిర్మించిందే నాగరికత కాదు... మనసుల మధ్య గోడలే. విజ్ఞానం పెరిగింది... కానీ విజ్ఞత తగ్గింది. శక్తి పెరిగింది... కానీ సహనం కరిగిపోయింది. ఇది ఆగాల్సిన సమయం...హింస కంటే ప్రేమ గొప్పదని గుర్తుచేసుకోవాల్సిన సమయం అస్త్రాల కంటే హృదయాలు బలంగా ఉండాలని నేర్చుకోవాల్సిన సమయం...మనిషిని చంపే శక్తి కాదు...మనిషిని కాపాడే స్నేహే నిజమైన అభివృద్ధి! జగ్గు మల్లారెడ్డి టీచర్ మీజ కంటెస్టెడ్ క్యాండిడేట్. బిబిస్మాట్ స్టేట్ జనరల్ సెక్రటరీ. (బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ)

# చేర్యాల కేంద్రం 12వ వార్డు అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన 12వ వార్డు కౌన్సిలర్

మేకార్తి దినపత్రిక మార్చి 4 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల పట్టణంలోని 12వ వార్డు అంగన్వాడి సెంటర్ ను సందర్శించి చిన్నపిల్లల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్న కౌన్సిలర్ షరపా బేగం ఖాజా పిల్లలకు అందవలసిన పౌష్టికా ఆహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని పిల్లల ఎదుగుదల లో అంగన్వాడి సెంటర్లు ఎంత దోహదపడుతాయని అలాగే పిల్లల స్థితిగతులను అవగాహన చేసుకోవడంలో నైపుణ్యం కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మౌలిక వసతులను పరిశీలించిన వారు ఇంకేమైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తేవాలని అంగన్వాడీ టీచర్ కు సూచించారు. అంగన్వాడి సెంటర్లకు స్వాసిత భవనాల కోసం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహకారంతో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో నూతన బిల్డింగుల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బాలమణి ఆయమ్మ పాల్గొన్నారు.

# ఖరీదైన ఇంజెక్షన్ల కోసం 2,50,000 రూపాయల ఎల్ ఓ సి అందజేత.

మేకార్తి దినపత్రిక మార్చి 4 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ నియోజక వర్గం బచ్చన్న పేట మండలం పోచన్నపేట గ్రామ మాల సామాజిక వర్గ కుటుంబానికి చెందిన సంగమల్ల. ప్రేమానండ్ అరుదైన కాళ్లలో బ్లడ్ క్లాటింగ్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఖరీదైన ఇంజెక్షన్ తీసుకుంటేనే జీవితం నిలబడే క్రమంలో నిరుపేద కుటుంబం కావడంతో ,స్థానిక సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకురాగా 2,50,000 ఎల్ఓసి (రెండు లక్షల యాబై వేల రూపాయల)ని రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సహకారముతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పోచన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు అంకిరెడ్డి శ్రీధర్ ,కొయ్యడి శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ సెల్ మండల్ ప్రెసిడెంట్ నల్ల మహేందర్ , మాజీ అధ్యక్షుడు గట్టు. మల్లేశ్,బొట్టు గణపతి తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల మున్సిపల్ 11 అంగన్వాడీ కేంద్రం లో ఏ ఎల్ ఎం ఎస్ సి కొత్త కమిటీ ఎన్నిక.

మేకార్తి దినపత్రిక మార్చి 4
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండల కేంద్రం 11వ అంగన్వాడీ కేంద్రంలో నాలుగవ వార్డు కౌన్సిలర్ నిమ్మ సుప్రజా రాజీవ్ రెడ్డి చేర్యాల 11 వ అంగన్వాడి కేంద్రానికి ఎల్ ఎం ఎస్ సి కమిటీ చైర్పర్సన్ గా ఎన్నిక కావడం జరిగింది.. అంగన్వాడి టీచర్ తాటిపాముల కృష్ణవేణి నిమ్మ సుప్రజ ను శాల్వాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది..ఈ కొత్త కమిటీలో భాగంగా కౌన్సిలర్ చైర్ పర్సన్ గా ఉండి ఆశ,గర్భిణీ, 7 నెలల నుండి మూడు సంవత్సరముల ఇయర్స్ తల్లి, మూడు నుండి ఆరు సంవత్సరముల ప్రీ స్కూల్ విద్యార్థి తల్లి, వివో సంఘాల నుండి ఇద్దరు అధ్యక్షులు, కిశోర బాలిక ఇలా 11 మందితో కూడిన కమిటీకి అంగన్వాడీ టీచర్ కన్వీనర్ గా పనిచేస్తూ ప్రతి నెల ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ లో తీర్మానాలు చేసుకుంటూ విషయాలు చర్చించుకుంటూ ఐదవ తేదీ లోపు కమిటీ మీటింగ్ పెట్టుకోవడం జరుగుతుంది అని కమిటీ మీటింగ్లోవివరించడ.జరిగినది. కౌన్సిలర్ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి బాలామృతం ఎగ్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది.. అంగన్వాడి కేంద్ర పరిధిలో ఏది ఉన్న నేను పరిశీలన చేస్తాను అని తల్లులకు చెప్పడమైనది.. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి గుస్కరాందాస్ , కమిటీ మెంబర్స్ గుస్క వాసంతి, మహిళా సంఘం అధ్యక్షురాలు ఫర్వీన్, పరంకుశం రమ,కళ,రేణుక,సుష్మ, భార్గవి కరుణ, అనూష, నికిత ఆయా మొదలగు వారు పాల్గొన్నారు.

# గూడెం గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

మేకార్తి దినపత్రిక మార్చ్4:

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చంద్రగ్రహ నివారణార్థం అష్టోత్తర శతకలాభిషేకం, నిత్యావనము, సుదర్శనహవనము, పూర్ణాహుతి, బలిహరణం, తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ శాశ్వత అధ్యక్షులు శ్రీ మాధవి వెంకటేశ్వరరావు మరియు అధ్యక్షులు గంభీరావుపేట రాజమణి బాలయ్య గారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నది. సాయంకాలం శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం ఎదురుకోళ్ల ఉత్సవం దీపోత్సవం నిత్య పావనము పూర్ణాహుతి బలిహరణం తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలు జరుగునని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పనిహారం ప్రవీణాచార్య, విద్యాసాగర్ రావు చిట్నేని ఆంజనేయరావు చిట్నేని శ్రీనివాసరావు ఎల్లా గౌడ్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు



# అయ్యా సీఎం రేవంత్ రెడ్డి గారు!? హ్యాపీ హోలీ..మాకెందుకీ రక్త కేళి ..!!

**- ఓట్లేసిన పాపనికి రక్తం కళ్ళ చూస్తారా ..?**
**- ప్రాణాలు పోతే గాని రోడ్డు పూర్తి చేయరా?**
**- గుండ్లపల్లి పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మాణం లో నిర్లక్ష్యం వీడండి.**
**- నడి రోడ్డు పై నిరసన తెలిపిన బిజెపి మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి.**

మేకార్తి దినపత్రిక
హ్యాపీ హోలీ అంటూ రంగుల పండుగ సంబరాలు చేసుకుంటుంటే, గన్నేరువరం మండలంలో డబుల్ రోడ్డు పై రక్త హోలీ జరుగుతుందని, అస్తవ్యస్తంగా , అసంపూర్తి పనులతో జాప్యం అవుతున్న గుండ్లపల్లి పోత్తూరు రోడ్డు నిర్మాణ పనులు తక్షణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బిజెపి మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మోఖంపై రంగులు చల్లుకొని నడిరోడ్డులో కూర్చుని నిరసన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. గుండ్లపల్లి పొత్తూరు రహదారి డబల్ రోడ్డు నిర్మాణం పట్ల కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు ఉన్న ఈ డబుల్ రోడ్డు కోసం దశాబ్దాలుగా ప్రజలు వేచి చూస్తున్నారని తెలిపారు. ప్రతి ఎన్నికల సమయంలో హామీలు... ప్రతి ప్రభుత్వంలో శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకుంటే, ఇక్కడి ప్రజలకు మాత్రం గాయాలు, ప్రమాదాలే మిగిలాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం 71 కోట్ల రూపాయల జి.ఓ. తీసుకొచ్చి



శంకుస్థాపన చేసి ప్రచారంతో సరిపెట్టుకుందని విమర్శించారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే “100 రోజుల్లో రోడ్డు నిర్మిస్తా” అని హామీ ఇచ్చి, ఉన్న రహదారినే చెడగొట్టి కంకర పోసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. నిత్యం ఆ కంకర రాళ్లు ఎగిరిపడి చిన్నారులు, వృద్ధులు గాయపడుతున్నారని. తన మొఖంపై ఉన్న హోలీ రంగులా ప్రజల ముఖాలపై రక్తపు మచ్చలు పడుతున్నాయన్నారు.. ఓట్లేసిన పాపానికి ప్రజలు రక్తం కళ్లతో చూడాలా?” అంటూ సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. వర్షాకాలం వస్తే మండలం మొత్తం జలదిగ్బంధనానికి గురవుతుందని, అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు. ఈ రహదారి కేవలం అసౌకర్యం కాదు ఇది ప్రాణహాని అని, ప్రతి రోజు ప్రమాదాల అంచున ప్రజలు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజల ప్రాణాలు కూడా విలువైనవేనన్నారు., ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించి గుండ్లపల్లి పొత్తూరు డబల్ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# అలుగునూరులో రంగుల హోలీ సందడి

**- ఐక్యతకు ప్రతీకగా వేడుకలు కార్పొరేటర్ కాల్వ మల్లేశం**

మేకార్తి దినపత్రిక



కరీంనగర్ నగరంలోని అలుగునూర్ 8వ డివిజన్‌లో హోలీ పండుగను బి ఆర్ ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు కలిసి ఉత్సాహభరితంగా నిర్వహించారు. కార్పొరేటర్ కాల్వ మల్లేశం పాల్గొని ప్రజలతో కలిసి రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. డివిజన్ అంతటా హర్షాతిరేక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా కార్పొరేటర్ కాల్వ మల్లేశం మాట్లాడుతూ, హోలీ పండుగ మనుషుల మధ్య ఉన్న భేదాలను తొలగించి సోదరభావాన్ని పెంపొందించే పండుగ అని తెలిపారు. ఇలాంటి పండుగలు సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని, అందరూ పరస్పర గౌరవంతో, సురక్షితంగా పండుగను జరుపుకోవాలని సూచించారు.వేడుకల్లో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ, హర్షాతిరేకంగా హోలీ సంబురాలను జరుపుకున్నారు.

# హోలీ సంబరాలు చేస్తున్న నవనాథపురం ప్రెస్ క్లబ్ సభ్యులు

**- ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్..**

మేకార్తి దినపత్రిక
నవనాతపురం ప్రెస్ క్లబ్ హోలీ సందర్భంగా చెడుపై మంచి విజయమే హోలీ పండుగ అని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, సిఏ ఈరవత్రి రాజశేఖర్ చెప్పారు. ఆర్మూర్ పట్టణంలో హోలీ పండుగ సందర్భంగా మంగళవారం జర్నలిస్టులు ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ కు రంగులు పూసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ అంటే రంగుల పండుగనే కాకుండా



చెడుపై విజయం అనే అర్థం ఉందన్నారు. ఈ పండుగను అందరూ కలిసిమెలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు. హోలీలోని రంగుల మాదిరిగా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఆయన కోరారు. ఫౌండేషన్ తరపున గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని రాబోయే రోజుల్లో సైతం కార్యక్రమాలు చేపడతామన్నారు. జర్నలిస్టు మిత్రులకు రాజశేఖర్ రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సాత్ పుతే శ్రీనివాస్, శ్రావణ్, నరేందర్, గోజురు మహిపాల్, బారడ్ గణేష్, మహేష్, తమ్మె వినోద్, వెంకటేశ్వర్లు, వినోద్, మ్యాక దినేష్, సామ సురేష్, గటడి అరుణ్, సాయి, అనిఫ్ ఫౌండేషన్ సభ్యులు రజని కిరాడ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలకు హోలీ శుభాకాంక్షలు..**

ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగను అందరూ కలిసిమెలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు. ఈ పండుగను పేద, ధనిక అనే భేదం లేకుండా రంగుల మాదిరిగా కలిసిపోయి ఉల్లాసంగా జరుపుకోవాలన్నారు. అయ్యప్ప ఫౌండేషన్ తరపున రాబోయే రోజుల్లో మంచి కార్యక్రమాలు చేపడతామన్నారు.

# దళితుల స్వేచ్ఛకు భంగం కలిగిస్తే ఊరుకోం...

**జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం..**

మేకార్తి దినపత్రిక మార్చ్ 4 గంభీరావుపేట మండల రిపోర్టర్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దళితులపైన దాడులు జరుగుతూనే ఉన్నాయి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని దాడి జరిగిన వారికి అండగా నిలవాలని దోసల చంద్రం మాట్లాడడం జరిగింది . ఏ ప్రభుత్వం వచ్చినా దళితుల మీదనే దాడులు జరుగుతున్నాయి దళితుల స్వేచ్ఛకు భంగం కలిగించే పనులు చేస్తున్న వారిని తక్షణమే అరెస్టు చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడారు




# హోలీ జరుపుకున్న జర్నలిస్టులు

**- ఎసిపి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి లతో హోలీ సంబరాలు.**
**- ఫౌండేషన్ చైర్మన్లు ఈరవత్రి రాజశేఖర్, అయ్యప్ప శ్రీనివాస్ లకు రంగులు పూసిన జర్నలిస్టులు..**
**- ఆనందోత్సవాలతో హోలీ జరిపిన జర్నలిస్టులు..**

మేకార్తి దినపత్రిక
ఆర్మూర్ పట్టణం నవనాథపురం ప్రెస్ క్లబ్ లోని జర్నలిస్టులు మంగళవారం ఆనందోత్సవాల మధ్య హోలీ పండుగను జరిపారు. జర్నలిస్టులు సాత్ పుతే శ్రీనివాస్, నరేందర్, శ్రావణ్, గోజూరు మహిపాల్, బారడ్ గణేష్, మహేష్, తమ్మి వినోద్, రాకేష్, వెంకటేశం గుప్తా, మ్యాక దినేష్, వినోద్, సామ సురేష్, గటడి అరుణ్, సాయి, అనిఫ్ లు ఒకరినొకరు రంగులు పూసుకొని హోలీ సంబరాలు జరిపారు. ఆర్మూర్ ఏసిపీ కార్యాలయానికి వెళ్లి ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఆలూరు రోడ్డు వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ కాట్ పల్లి వెంకటరెడ్డి వద్దకు వెళ్లి జర్నలిస్టులు రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు చెప్పారు. ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ హౌసింగ్ బోర్డ్ వద్ద ఉండడంతో ఆయన వద్దకు వెళ్లి జర్నలిస్టులు రంగులు పూసి



హోలీ సంబరాలు జరిపారు. మహాలక్ష్మి కాలనీ లో నివసిస్తున్న అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ వద్దకు వెళ్లి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ కే కాంప్లెక్స్ వద్ద యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విజయ్ అగర్వాల్ ను జర్నలిస్టులు కలిసి రంగులు పూసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ లు రాజశేఖర్, అయ్యప్ప శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విజయ్ అగర్వాల్ మాట్లాడుతూ పట్టణ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలు హోలీ పండుగను ఆనందోత్సవాల మధ్య శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు రజనీష్ కిరాడ్, సాత్ పుతే గంగాధర్, రామ్ సింగ్ పాల్గొన్నారు.

# చేర్యాల మున్సిపల్ 11 అంగన్వాడీ కేంద్రం లో ఏ ఎల్ ఎం ఎస్ సి కొత్త కమిటీ ఎన్నిక.

మేకార్తి దినపత్రిక మార్చి 4
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండల కేంద్రం 11వ అంగన్వాడీ కేంద్రంలో నాలుగవ వార్డు కౌన్సిలర్ నిమ్మ సుప్రజా రాజీవ్ రెడ్డి చేర్యాల 11 వ అంగన్వాడి కేంద్రానికి ఎల్ ఎం ఎస్ సి కమిటీ చైర్పర్సన్ గా ఎన్నిక కావడం జరిగింది.. అంగన్వాడి టీచర్ తాటిపాముల కృష్ణవేణి నిమ్మ సుప్రజ ను శాల్వాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది..ఈ కొత్త కమిటీలో భాగంగా కౌన్సిలర్ చైర్ పర్సన్ గా ఉండి ఆశ,గర్భిణీ, 7 నెలల నుండి మూడు సంవత్సరముల ఇయర్స్ తల్లి, మూడు నుండి ఆరు సంవత్సరముల ప్రీ స్కూల్ విద్యార్థి తల్లి, వివో సంఘాల నుండి ఇద్దరు అధ్యక్షులు, కిశోర బాలిక ఇలా 11 మందితో కూడిన కమిటీకి అంగన్వాడీ టీచర్ కన్వీనర్ గా పనిచేస్తూ ప్రతి నెల ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ లో తీర్మానాలు చేసుకుంటూ విషయాలు చర్చించుకుంటూ ఐదవ తేదీ లోపు కమిటీ మీటింగ్ పెట్టుకోవడం జరుగుతుంది అని కమిటీ మీటింగ్లోవివరించడ.జరిగినది. కౌన్సిలర్ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి బాలామృతం ఎగ్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది.. అంగన్వాడి కేంద్ర పరిధిలో ఏది ఉన్న నేను పరిశీలన చేస్తాను అని తల్లులకు చెప్పడమైనది.. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి గుస్కరాందాస్ , కమిటీ మెంబర్స్ గుస్క వాసంతి, మహిళా సంఘం అధ్యక్షురాలు ఫర్విన్, పరంకుశం రమ,కళ,రేణుక,సుష్మ, భార్గవి కరుణ, అనూష, నికిత ఆయా మొదలగు వారు పాల్గొన్నారు.

# రిసెప్షన్ వేడుకల్లో విజయ్ దేవరకొండ భావోద్వేగ ప్రసంగం

**- దేవరకొండ ఫౌండేషన్ ద్వారా స్కాలర్షిప్లు అందజేస్తానని హామీ**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలం తుమ్మలపేట గ్రామంలో జరిగిన రిసెప్షన్ వేడుకల్లో సినీ నటుడు విజయ్ దేవరకొండ నూతన గృహప్రవేశం చేసి ఐదు వేల మందికి పైగా విందును ఏర్పాటు చేశారు. రిసెప్షన్ వేడుకల అనంతరం విజయ్



దేవరకొండ విద్యారంగానికి తన వంతు సహకారాన్ని ప్రకటించారు. తన తొలి పుట్టినరోజు జరుపుకున్న ఈ మట్టితో తనకు విడదీయలేని అనుబంధం ఉందని అదేవిధంగా తల్లిదండ్రుల కోరిక మేరకే ఇక్కడ ఇల్లు నిర్మించుకున్నానని ఆయన తెలిపారు. విద్యారంగంలో అందరూ ముందుండాలని అచ్చంపేట డివిజన్లోని 44 పాఠశాలల్లో చదువుతున్న 9, 10 తరగతుల విద్యార్థులకు ఈ ఏడాది నుంచి దేవరకొండ ఫౌండేషన్ ద్వారా స్కాలర్ షిప్పులు అందజేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి పాఠశాలలో ప్రథమ మరియు ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఈ నగదు పురస్కారాలు అందజేస్తామని తెలిపారు అదేవిధంగా తమ్ముడు ఆనంద్ దేవరకొండ వివాహం కూడా ఇక్కడే జరిపిస్తానని తెలిపారు.

# నర్సంపేట డివిజన్ ప్రెస్ క్లబ్ కొత్త కమిటీ, గౌరవాధ్యక్షుడిగా మన్నెం వీరేందర్ రెడ్డి, అధ్యక్షునిగా ఈదుల కృష్ణ.

మేకార్తి దినపత్రిక



నర్సంపేట డివిజన్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని గౌరవ అధ్యక్షులు మన్నెం వీరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా ఈదుల కృష్ణ, ఉపాధ్యక్షులుగా జూలూరి నరేష్, ప్రధాన కార్యదర్శిగా కేశరాజు సాయికుమార్, కోశాధికారిగా భూక్య వెంకన్న కార్యదర్శిగా ధూపటి సుమన్ సంయుక్త కార్యదర్శిగా ఆకుల రాజేందర్, కళ్యాణి, కార్యవర్గ సభ్యులుగా పాలడుగుల రవి, జరుపుల రాజేష్, ప్రవీణ్, మాదారపు శీను, మామిండ్ల వెంకటేష్,కూస సుదర్శన్, గూగులోత్ అమృ, నితీష్, ఎస్ కే జాఫర్ జన్న రవి, గూడపు అమరేందర్ ,రమేష్ లు ఏకాగ్రవంగా ఎన్నికయ్యారు.

## చంద్రగ్రహణం సందర్భంగా నియోజకవర్గంలోని ఆలయాల మూసివేత

**- రేపు ఉదయం నుండి యధావిధిగా ఆలయ దర్శనాలు ప్రారంభం**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అన్ని ఆలయాలు ఈరోజు ఏర్పడనున్న సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా గర్భగుడితోపాటు పలు ఆలయాలు తాత్కాలికంగా మూసి వేయడం జరిగింది. మంగళవారం మధ్యాహ్నం 3:21 గంటలకు ప్రారంభమయ్యే చంద్రగ్రహణం రాత్రి 7:52 గంటల వరకు కొనసాగనుంది. సాంప్రదాయ ఆచారాలను అనుసరిస్తూ చంద్రగ్రహణం ముగిసిన అనంతరం ఆలయాలను శుద్ధి చేసే కార్యక్రమాలు నిర్వహించి ఆ తర్వాతే భక్తులకు దర్శనానికి అనుమతించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు మరియు ఆలయ కమిటీ చైర్మన్ లు, కమిటీ సభ్యులు తెలిపారు. రేపు ఉదయం నుండి ఆలయాలు అన్ని యధావిధిగా దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు.

## ఘనంగా నిర్వహించిన హోలీ సంబరాలు

మేకార్తి దినపత్రిక



జి జి ఫౌండేషన్ మరియు ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్న మిత్రబృందం అనంతరం జి జి ఫౌండేషన్ ప్రస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ కృత్రిమ రంగులను ఒకరినొకరు ఆత్మీయతతో మూసుకొని ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారని అదేవిధంగా ఆర్మూర్ పట్టణ ప్రజలకు హోలీ పండగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందనీ తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మంచిర్యాల కిషన్, సంతని గణేష్ ,శ్రీరామ్ శ్రీనివాస్, బొచ్కర్ వేణు, జీవి. అరవింద్, పోహర్ నాగేందర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ కి మేయర్ పరామర్శ

మేకార్తి దినపత్రిక



కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ ప్రమాదవశాత్తు కాలుకు గాయం కావడంతో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ మంగళవారం రోజున హరీష్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానికనాయకులు, కార్యకర్తలకు మేయర్ కోలగని శ్రీనివాస్ ఈ సందర్భంగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కేంచ శేఖర్, జిల్లా నాయకులు ఎర్రోళ్ల ప్రదీప్, ప్రధాన కార్యదర్శి కొప్పుల హరిప్రసాద్, గొపు మునీదర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పుష్పాలంకరణ వేడుక కార్యక్రమంకి హాజరు అయి చిరంజీవులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ పార్టీ

**- జిల్లా నాయకులు సోయం వీరభద్రం**

మేకార్తి దినపత్రిక



అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం తాటిసుబ్బన్నగూడెం గ్రామం లో తాటి శ్రీకాంత్ దుర్గాదేవి దంపతుల కుమార్తేలు చి" యోగమృత, చి"సాయిదేవన్సిల పుష్పాలంకరణ వేడుక కార్యక్రమంకి మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తో కలిసి చిరంజీవులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం .ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చేపా రాఘవయ్య,వుకే బుల్లిబాబు పాయం సూర్యం,మాడి ముత్యాలరావు,ప్రభాకర్,కీసరి మల్లికార్జునరావు,సోయం సత్యనారాయణ,సున్నం శ్రీను పలువురు పాల్గొన్నారు

## చెరువులో పడి ఇద్దరు రైల్వే ట్రాక్ గల్లంతు

మేకార్తి దినపత్రిక, మార్చ్ 04 రాజన్న సిరిసిల్ల జిల్లా



తంగళ్ళపల్లి మండలం పాపయ్య పల్లె గ్రామ శివారులో రైల్వే ట్రాక్ నిర్మాణ పనులకు వచ్చిన ఇద్దరు కూలీలు హోలీ పండుగ జరుపుకొని స్నానం చేసేందుకు సమీప చెరువులోకి వెళ్ళగా అందులో పడి గల్లంతు అయినట్టు సమాచారం... బృందాలతో గాలిస్తున్నారు.

# పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

మేకార్తి దినపత్రిక

మండలంలోని నూతనముగా ఎన్నికైన గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యులు 290 మందికి పరిపాలన పరంగా వారి భాధ్యతలు, నూతన పంచాయితీ రాజ్ చట్టం- 2018, గ్రామ పంచాయితీ పరిపాలన వ్యవహారాలు, అభివృద్ధి మొదలగు విషయముల పై అవగాహన కల్పించుటకు శిక్షణ కార్యక్రమములు మల్లారం గ్రామం, రైతు వేదిక నందు ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే 5 రోజుల శిక్షణ కార్యక్రమము కు 1. ఆకినేపల్లి, 2.అల్లిపల్లి, 3.అంకంపాలెం, 4.ఆర్లపెంట, 5. బాలరాజుగూడెం 6.దమ్మపేట,



7.గండుగులపల్లి, 8.గణేష్ పాడు, 9.గున్నేపల్లి, 10.జగ్గారం పంచాయతీలకు చెందిన 92 మంది మార్చి 04 వ తేదీ నుండి 08 వ తేదీలలో పాల్గొనాలి అని, 1. జమేదార్ బంజర్, 2. కొమ్ముగూడెం, 3. లింగాలపల్లి, 4. మల్కారం, 5. మందలపల్లి, 6. మారప్పగూడెం, 7. మొద్దులగూడెం, 8. మొండివర్రె, 9. ముష్టిబండ, 10.నాచారం గ్రామ పంచాయతీలకు చెందిన 100 వార్డు సభ్యులు మార్చి 09 వ తేదీ నుండి 13 వ తేదీలలో పాల్గొనాలి అని, 1. నాగుపల్లి, 2. పార్కలగండి, 3. పట్వారిగూడెం, 4. పెద్దగొల్లగూడెం, 5. పూసుకుంట, 6. రాచూరుపల్లి-లచ్చాపురం, 7. సీతారాంపురం, 8. శ్రీరాంపురం, 9. తాటిసుబ్బన్నగూడెం, 10. తొట్టిపంపు, 11. వడ్లగూడెం గ్రామ పంచాయతీలకు చెందిన 98 వార్డు సభ్యులు ఏప్రిల్ 06 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జరిగే శిక్షణ తరగతులలో పాల్గొనాలి అని, హాజరయ్యే వార్డు సభ్యులు రిజిస్ట్రేషన్ కోసం తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ మరియు ఆధార్ కార్డు కి అనుసంధానమైన మొబైల్ నెంబర్ ఉండాలి అని, గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యులు ఈ శిక్షణ కార్యక్రమములో 5 రోజులు తప్పని సరిగా హాజరు అగుటకు పంచాయితీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలి అని దమ్మపేట మండల పరిషత్ అధికారి రవీందర్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.
21

## ఆర్మూర్‌లో విషాదం: హోలీ సంబరాల్లో అపశ్రుతి..

# చెరువులో పడి బాలుడి మృతి

మేకార్తి దినపత్రిక

రంగుల పండుగ హోలీ ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. స్నేహితులతో కలిసి పండుగ జరుపుకుంటానని వెళ్లిన ఆ బాలుడు..తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో ఆర్మూర్ పట్టణ కేంద్రంలో విషాద ఛాయలు అలముకున్నాయి.ఆర్మూర్ పట్టణానికి చెందిన బొగడమేది హర్షిత్(15) అనే బాలుడు హోలీ పండుగ సందర్భంగా తన స్నేహితులతో కలిసి రంగులు ఆడుకుంటానని తల్లిదండ్రులకు చెప్పి ఉత్సాహంగా ఇంటి నుండి బయటకు



వెళ్లాడు.ఆడుకుంటున్న క్రమంలో స్థానిక గుండ్ల చెరువు వద్దకు చేరుకున్న హర్షిత్ ప్రమాదవశాత్తు కాలుజారి లోతైన నీటిలో పడిపోయాడు. గమనించే లోపే నీట మునిగి ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడు.
మృతుడి తండ్రి నరేష్ ఒక ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. వారికి ఇద్దరు కుమారులు అందులో పెద్ద కుమారుడు హర్షిత్ మృతి చెందడంతో కుటుంబీకులు బోరుణ విలపిస్తున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు విగతజీవిగా పడి ఉండటాన్ని చూసి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందడంతో వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు.రెస్క్యూ టీం సహాయంతో గాలింపు చేపట్టి మృతదేహాన్ని చెరువులో నుండి బయటకు తీయించారు.ఈ ప్రమాదానికి సంబంధించి ఎటువంటి అనుమానాలు లేవని,కేవలం కాలుజారి పడటం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మృతుడి తండ్రి భోజన్న స్పష్టం చేసినట్లు పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు తదుపరి చర్యలు చేపట్టారు.

# ఆదివాసీలపై అటవీశాఖ అధికారుల దాడులు తక్షణమే ఆపాలి..

**- ఆదివాసుల భూములు వారికే చెందాలి..**

**- బాధితులను పరామర్శించిన ఆధార్ పార్టీ అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్..**

మేకార్తి దినపత్రిక

ఆదివాసీలపై అటవీశాఖ అధికారుల దాడులను తక్షణమే ఆపాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం అశ్వరావుపేట మండలం ఉరుములబండ గ్రామంలో ఆదివాసి దళిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆదివాసీలు పలు పలు విషయాలను వెల్లడించారు. తాము గత 35 సంవత్సరాలుగా భూములను సాగు చేసుకుంటూ ఇక్కడ జీవిస్తుంటే అటవిశాఖ అధికారులు దౌర్జన్యంగా మా పై దాడులు చేస్తున్నారని ఆయనకు తెలిపారు. దీనిపై స్పందించిన కేశవ గౌడ్ తక్షణమే ఆదివాసీల భూములను వారికి ఇవ్వాలని, అటవీ శాఖ అధికారులు ఇలా దాడులు చేయడం సరైనది కాదన్నారు. దాడుల్లో ఓ



యువకుడు తీవ్ర గాయాలై హాస్పటల్లో ఉన్నారని, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ప్రాణాలు తీసే విధంగా అటవిశాఖ అధికారులు వ్యవహరించటం సరైనది కాదన్నారు. తక్షణమే ఆదివాసీలపై దాడులు ఆపాలని, లేనీపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి. తాగారం రాంబాబు . కనితి సుబ్బారావు కనితే మల్లేష్ఆధార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అరుదైన బ్లడ్ గ్రూప్ రక్తదాన ప్రాణదానం మరోసారి ప్రాణదాత గా గంజి వెంకట్

మేకార్తి దినపత్రిక

ప్రాణాలు కాపాడటం మాటల్లో కాదు చేతల్లో చూపించాలి అని మరోసారి నిరూపించారు సౌమ్యుడు సహాయస్వభావి గంజి వెంకట్ అత్యవసర హార్ట్ బైపాస్ శస్త్రచికిత్స కోసం అరుదైన ఏబీ నెగటివ్ రక్తం అవసరమని తెలిసిన వెంటనే 9 వ సారి రక్తదానం చేసి ఒక కుటుంబానికి ఆశాకిరణంగా నిలిచారు. వెంకట్ గత 16 సంవత్సరాలుగా నందిగామలో ఫోటోగ్రాఫర్‌గా సేవలందిస్తున్నారు



వృత్తి ఒకటి మనసు మరొకటి ఎవరైనా సహాయం కోరితే ముందుండే వ్యక్తి ఆయన దూరం ఖర్చు సమయం ఏదీ ఆపలేదు స్వంత వ్యయంతో వెళ్లి రక్తదానం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు జగ్గయ్యపేటకు చెందిన గోవర్ధన అనే మహిళకు హార్ట్ బైపాస్ శస్త్రచికిత్స నిమిత్తం 6 ప్యాకెట్ల ఏబీ నెగటివ్ రక్తం అవసరమైంది. ఈ వారం మార్చి 2026న మంగళగిరిలోని హాస్పిటల్ లో శస్త్రచికిత్స జరగనుంది సమాచారం అందగానే వెంటనే స్పందించి రక్తదానం చేశారురక్తం పొందిన కుటుంబ సభ్యులు వెంకట్‌కు కృతజ్ఞతలు తెలిపారు వైద్యులు నందిగామ రక్తదాతల సంఘ సభ్యులు ఆయన సేవలను అభినందించారు వెంకట్ మాట్లాడుతూరక్తదానం అంటే జీవదానం ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలను కాపాడగలదు అందరూ ముందుకు రావాలి రక్తదానం చేసిన వారు ఆరోగ్యంగా ఉంటారు ఇది నా అనుభవం అని పిలుపునిచ్చారు

## బంజారా జాతి బిడ్డ బాబు నాయక్ ప్రతిభ దేశానికే గర్వకారణం....

**- శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేసిన జిల్లా కలెక్టర్**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని జీవుల తండాకు చెందిన సభావాద్ బాబు నాయక్ క్రీడారంగంలో ప్రతిభ కనబరిచారు జాతీయస్థాయిలో వాల్ బ్యాట్మెంటన్ జట్టుకు బాబు నాయక్ ఎంపికాయి తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ తరపున రాణించి గోల్డ్ మెడల్ సాధించి రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా బాబు నాయక్ ను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శాలువాతో సన్మానించి అదేవిధంగా పత్రాన్ని కూడా అందజేశారు. బాబు నాయక్ సాధించిన విజయం ఒక జిల్లాకే కాకుండా దేశానికి గర్వకారణం అని కలెక్టర్ కొనియాడారు. జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సంపాదించినందుకు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నల్లమల్ల ప్రాంతం నుండి ప్రపంచ స్థాయిలో ఆడడం గర్వంగా ఉందని గ్రామ యువకులు బాబు నాయక్ ను అభినందించారు.

# సాయి నగర్ లో కలకలం రేపుతున్న క్షుద్ర పూజలు

**– భయాందోళనకు గురవుతున్న కాలనీవాసులు స్థానికులు**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీలో క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి. సాయి నగర్ కాలనీలో నివసిస్తున్న దేవా అనే వ్యక్తి ఇంటి ముందు గుర్తుతెలియని వ్యక్తులు నిన్న అర్ధరాత్రి సమయంలో చేతబడి చేశారు. ఉదయం వారు లేచి చూడగా ఇంటిముందు కోడి పేగులు,



పాము బొమ్మ, పసుపు కుంకుమ కలిపిన బియ్యం, నల్లకోడి, నిమ్మకాయలతో కూడిన పూజ సామాగ్రిని చూసి కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన ఎలాంటి సమాచారం మాకు అందలేదని అచ్చంపేట పట్టణ ఎస్సై ఇందిరా తెలిపారు. చంద్రగ్రహణం రానున్న నేపథ్యంలో ముందస్తుగా ఇలాంటి పనులు చేశారా లేదా కుటుంబ సభ్యులను భయాందోళనకు గురి చేయడానికి చేశారా అని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే అచ్చంపేట నియోజకవర్గం లో క్షుద్ర పూజలు చేయడంతో కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పట్టణ ప్రాంతంలో రక్షణ లేకపోతే గ్రామీణ ప్రాంతాల్లో క్షుద్ర పూజలు చాలా జరుగుతాయని వారికి ఏ విధంగా రక్షణ ఉంటుందని పలు ప్రశ్నలు వెలువెత్తుతున్నాయి. ఇలాంటి క్షుద్ర పూజలకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# కుషాయిగూడలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ కు 427వ వారం పూలమాలలు

మేకార్తి దినపత్రిక
కుషాయిగూడ బస్ డిపో వద్ద ప్రపంచ మేధావి భారతరత్న బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ గారి విగ్రహానికి ఆ మహానుభావుడు జన్మించిన మంగళ వారాన్ని పురస్కరించుకొని నిర్వహించే ప్రతి మంగళవారం పూలమాల కార్యక్రమం 427 వ వారం అదేవిధంగా త్యాగమూర్తి రమాబాయి అంబేద్కర్ గారి విగ్రహానికి 47వ వారం పూలమాల వేసి ఆ పుణ్య దంపతులను స్మరించుకోవడం




పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ జై భీమ్.. జై జై భీమ్ నినాదాలతో మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ గారి నీ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గౌడ రవికిరణ్, కుషాయిగూడ బస్ డిపో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ పబ్లిసిటీ సెక్రటరీ ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీ ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ యాదయ్య, సిద్దయ్య, వెంకన్న, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలోని శాంతి, ఐక్యత, స్నేహానికి ప్రతీక హోలీ పండుగ

**– రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

మేకార్తి దినపత్రిక
పాత పాల్వంచలో కొత్వాల స్వగృహంలో ఉత్సాహంగా మహిళల హోలీ వేడుకలు సమాజంలోని శాంతి, ప్రేమ, ఐక్యత, స్నేహానికి ప్రతీకగా జరుపుకునే పండుగ హోలీ అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. హోలీ పండుగ సందర్భంగా మంగళవారం పాత పాల్వంచ గడియకట్టలోని కొత్వాల స్వగృహంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి నేతృత్వంలో మహిళలు, యువకులు ఉత్సాహంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. మహిళలు రంగులు చల్లుకుంటూ డాన్సులు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ హోలీ చెడుపై విజయం సాధించిన తరుణమని, రంగురంగుల సంబరాల వేడుక అని అన్నారు. హోలీ పండుగ అందరి జీవితాలలో రంగులద్ది, సంతోషాలు నింపాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మైసమ్మతల్లి దేవాలయం కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం



శరత్, గడదాసు వెంకట్, కోసూరి కిరణ్ కుమార్, కరుకుల సతీష్, రౌతు మల్లేష్, నాగరాజు, బొమ్మకంటి శ్రీను, బొమ్మకంటి వెంకన్న, నర్సింహారావు, లోగాని రామకృష్ణ, శరన్, చారుగుండ్ల మోహన్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాని మార్వాడి సంఘం ఆధ్వర్యంలో కాముడి దహనం



మేకార్తి దినపత్రిక
హోలీ పండుగ సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ రాజస్థాని మార్వాడి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాముడి దహన కార్యక్రమానికి ముఖ్య మాజీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, ఎస్ ఐ విజయ్ లు పాల్గొన్నారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ.. అంతర్గత కామం, అహంకారం, చెడు ఆలోచనలను దహనం చేసి, ప్రతి ఒక్కరి జీవితంలో మంచిని పెంపొందించే సంకేతంగా, పాత కట్టెలు, పిడుకలతో పెద్ద మంట పెట్టి ఈ కాముడి దహనం కార్యక్రమం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్వాడీ సంఘం అధ్యక్షుడు కైలాష్ శర్మ, మార్వాడీ నాయకులు నరేష్ సాంక్ల, పవన్ కుమార్ శర్మ, బాబులాల్ జీ, స సిర్వీ, దుర్గా రామ్, వినోద్ జైన్, బైరొ సింగ్, నారాయణ లాల్, హంబాడ్, నేమిచంద్ కచ్చావ, సోహన్ లాల్ సిర్వీ, దినేష్ టాంక్, నరేష్ ఖండెల్వాల్, చోగారం సిర్వీ, అనిల్ జైన్, ప్రకాష్ చౌదరి, ఓం ప్రకాష్ చౌదరి, పురుషోత్తం తివారి, సునీల్ జీ అశోక్, అనిల్ గుప్తా, దేవేందర్ కుమార్, శేఖర్ గౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.ద

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**– బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ దేశోద్ధారక భవన్ లో సమావేశం**

మేకార్తి దినపత్రిక
గత ఎన్నికల సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ కోరుతూ నాగరాజు గొల్లపల్లి , అంభు రాథోడ్, కాట్రావత్ శ్రీను మాతో సహా మరో 6మంది



ఉద్యమకారులం హైకోర్టు లో ఫిబ్రవరి 09 న పిటిషన్ దఖాలు చేయడం జరిగింది. ఫిబ్రవరి 23న కోర్ట్ నెంబర్ 04 లో జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి గారు ఇరువాదనలు విన్న తర్వాత, పిటిషన్ వేసిన తెలంగాణ ఉద్యమ కారులకు అనుకుల తీర్పు ఇచ్చారు. ఈ కేసు సందర్భంగా హై కోర్ట్ లో ఉద్యమకారుల తరపున వాదనలు వినిపించిన అడ్వొకేట్ కరుణాకర్ రెడ్డి గారికి ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ సంఘాల నాయకులు ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. పిటిషన్ వేసిన 9 మంది ఉద్యమకారులకు హై కోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్ కి అడ్వొకేట్ కరుణాకర్ రెడ్డి మరియు వివిధ ఉద్యమ సంఘాల నాయకులు ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్రనేత జేఏసీ శ్రీనివాస్, రాములు, సుల్తాన్, సునీల్, యాదగిరి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.
3

# వన్యప్రాణుల సంరక్షణ పై విద్యార్థులకు పోటీ పరీక్షలు

**– వన్యప్రాణుల ప్రాముఖ్యతను వివరించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణుల సంరక్షణపై వ్యాసరచన పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన



విద్యార్థులను జంగల్ సఫారీకి తీసుకెళ్లి అడవి పై అవగాహన కల్పిస్తామని ఎఫ్డిఓ చంద్రశేఖర్ తెలిపారు. వన్యప్రాణుల జీవన విధానం మరియు వాటి సంరక్షణకు సంబంధించిన ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన తెలిపారు. అచ్చంపేట పట్టణ కేంద్రంలో విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి ఓ తో పాటు డి ఎఫ్ ఓ రేవంత్ చంద్ర, సెక్షన్ ఆఫీసర్లు, రేంజర్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, జంగల్ సఫారీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఖాదీరాబాద్ గ్రామప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు

**– హోలీ సంబరాల్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ మన్నే ఇందిర ఈశ్వరయ్య**

మేకార్తి దినపత్రిక
ఆందోల్ నియోజకవర్గం లోని వట్పల్లి మండలం ఖాదిరాబాద్ గ్రామంలో హోలీ పండుగని గ్రామ యూత్ తో కలిసి ఘనంగా నిర్వహించిన గ్రామ సర్పంచ్, మన్నె, ఇందిరా ఈశ్వరయ్య గ్రామస్తులతో కలిసి , హోలీ పండగ జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మన్నే ఇందిరా



ఈశ్వరయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ హోలీ లాగానే రంగవల్లులతో ఆనందం ఐశ్వర్యం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కార్యకర్తలు శ్రేయోభిలాషులు యువకులు పాల్గొన్నారు

# గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

**– 24 వారాల పరిమాణం గల గర్భాశయ ఫైబ్రైడ్ తొలగింపు**

మేకార్తి దినపత్రిక
సిద్దిపేట జిల్లా గజ్వేల్ జిల్లా ఆసుపత్రి వైద్యులు మరో అరుదైన విజయాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన 43 ఏళ్ల మహిళ గర్భాశయంలో పెరిగిన భారీ ఫైబ్రైడ్ (లియోమయోమా)ను శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా తొలగించారు. బాధిత మహిళ 24 వారాల గర్భం అంత పరిమాణం (సుమారు 13/11/10



సెంటీమీటర్లు) ఉన్న పెద్ద గర్భాశయ కణితతో బాధపడుతోంది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పర్యవేక్షణలో డాక్టర్ త్రివేణి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ప్రేమ్ కిషోర్, అనస్థీషియా నిపుణులు డాక్టర్ మైపాల్, డాక్టర్ సతీష్ కుమార్ మరియు నర్సింగ్ సిబ్బందితో కూడిన బృందం ఈ క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించి కణితను తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ మహిళల్లో గర్భాశయ ఫైబ్రైడ్లు సాధారణమే అయినా, ఇంత పెద్ద పరిమాణంలో ఉండటం అరుదని తెలిపారు. పొత్తికడుపులో నొప్పి, బరువుగా ఉండటం. తరచుగా మూత్ర విసర్జన మరియు వెన్నునొప్పి.సంతానలేమి లేదా పదేపదే గర్భస్రావాలు అవ్వడం, ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ఆసుపత్రిని సంప్రదించాలని ఆమె సూచించారు. విజయవంతంగా ఆపరేషన్ చేసిన వైద్య బృందాన్ని సూపరింటెండెంట్ అభినందించగా, రోగి బంధువులు ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# హోలీ సంబరాల్లో పాల్గొన్న 11 వ వార్డు కౌన్సిలర్ గూడెం కల్పనా నాగరాజు

మేకార్తి దినపత్రిక
జోగిపేట మున్సిపాలిటీ లోని 11 వ వార్డులో వార్డు కౌన్సిలర్ గూడెం కల్పనా నాగరాజు మరియు వార్డు సభ్యులు ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్బంగా కౌన్సిలర్ గూడెం కల్పనా నాగరాజు మాట్లాడుతూ ఈ పవిత్ర పండుగ



మనసమాజంలో ఐక్యత సోదర భావం మరియు సామరస్యాన్ని మరింత బలపరచాలని ఆకాంక్షిస్తూ హోలి రంగుల ప్రతి ఇంటిలో ఆనందం ఆరోగ్యం ఐశ్వర్యం నిండాలని నా వార్డ్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు అలాగే వార్డుప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేసారుఈ కార్యక్రమం లో వార్డు నాయకులు యువకులు పాల్గొన్నారు

# బీడు భూముల్లో సాగునీటి సిరులు

మేకార్తి దినపత్రిక
ఎస్సీల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. బీడు భూముల్లో సాగునీటి సిరులు నింపేందుకు పీఎంఏజీవై పథకంలో భాగంగా ఎస్సీల కోసం ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ యోజన(పీఎం అజయ్) పథకానికి శ్రీకారం చుట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రయోగాత్మకంగా 50 శాతం కంటే ఎక్కువ ఎస్సీ జనాభా కలిగిన గ్రామాలను ఎంపికచేసి ఈ పథకం ద్వారా ఎస్సీలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించే విధంగా కార్యాచరణ రూపొందించారు.

**బోర్ల తవ్వకాలకు ప్రతిపాదన..**

దళితుల భూములకు నీటి సౌకర్యం కల్పించడంలో ఆర్థిక స్తోమత అడ్డువస్తోంది. బోర్లు తవ్వేందుకు వెనుకాడాల్సిన పరిస్థితి. ఫలితంగా బీళ్లుగా మారుతున్నాయి. జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో గ్రామీణాభివృద్ధి, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు బోర్ల తవ్వకాలకు ప్రతిపాదించారు. గ్రామ సభలు నిర్వహించి రైతుల నుంచి వివరాలు సేకరించారు. గుర్తించిన భూముల్లో భూగర్భ జల శాఖ నీరు ఉందో లేదో తేల్చేందుకు సర్వే చేపట్టి బోర్ల తవ్వకాలను చేపట్టింది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com